# పల్నాడు జిల్లాలో అక్రమ రేషన్ మాఫియా జోరు

– పిడుగురాళ్ల కేంద్రంగా రేషన్ బియ్యం అక్రమ రవాణా
– రెచ్చిపోతున్న రేషన్ మాఫియా..??



గాయత్రి వార్తలు

పల్నాడు జిల్లా లో అక్రమ రేషన్ బియ్యం మాఫియా యధేచ్ఛగా కొనసాగుతుండటం తీవ్ర చర్చనీయాంశంగా మారింది...ముఖ్యంగా గురజాల నియోజకవర్గంలో ఈ అక్రమ దందా జోరుగా సాగుతున్నప్పటికీ, దాన్ని అరికట్టే అధికార యంత్రాంగం కనిపించకపోవడం అనేక అనుమానాలకు తావిస్తోంది.గురజాల నియోజకవర్గంలో ఏ ప్రాంతంలో రేషన్ బియ్యం అక్రమంగా కొనుగోలు చేసినా, అవన్నీ సాయంత్రానికి పిడుగురాళ్ల పట్టణంలోని ఒక రైస్ మిల్లుకు చేరాల్సిందే అన్నట్లుగా పరిస్థితి ఉందని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఈ వ్యవహారం వెనుక ఓ పార్టీ నాయకుడి అండదండలు ఉన్నాయనే వార్తలు గుప్పుమంటున్నాయి.?కూటమి ప్రభుత్వం ఎంతో విశ్వసనీయత, విధేయత చూపుతు వ్యవహరిస్తుంది, కానీ నీరు పేదలకు అందాల్సిన రేషన్ బియ్యాన్ని కొందరు దళారులు చీకటి ఒప్పందాలు చేసుకొని సామాన్యుడికి సైతం చుక్కలు చూపిస్తున్నారు, రేషన్ మాఫియాపై ఉక్కుపాదం మోపి, అక్రమ దందాకు చెక్ పెట్టాలని పిడుగురాళ్ల పట్టణ ప్రజలు పలువురు విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు, లైమ్ సిటీగా పిలవబడే పిడుగురాళ్ళను నేడు రేషన్ బియ్యం మాఫియాకు అడ్డాగా మారిందన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి... అధికార పార్టీ పేరు అడ్డం పెట్టుకొని, కొందరు నేతలు, అధికారులను కళ్ళు కప్పి రేషన్ వ్యాపారం సాగిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. నెలనెలా సంబంధిత అధికారులకు మామూలు చేరుతుండటంతో పిడుగురాళ్ల వైపు ఏ ఒక్క అధికారి కూడా కన్నెత్తి చూడటానికి సాహసం చేయడం లేదని స్థానికుల వాపోతున్నారు. అక్రమ రేషన్ మాఫియాపై తక్షణమే ఉన్నతస్థాయి విచారణ జరిపి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు...

## భావన కాలేజీ డైరెక్టర్ ఎం ఎస్ ఆర్ పై ఓ యువకుడు కత్తితో దాడి..

గాయత్రి వార్తలు



వాకింగ్ చేస్తున్న సమయంలో మంకీ క్యాప్ ధరించి వెంకటేష్ అనే వ్యక్తి కత్తితో చంపేందుకు ప్రయత్నించాడు..రెండుచోట్ల కత్తి గాయాలు, హటావుటిగా ఆసుపత్రికి తరలించారు.నిందితుడు ప్రస్తుతం వన్ టౌన్ పోలీసులు అదుపులో ఉన్నాడు. గత సంవత్సరం క్రితం తన చెల్లి కాలేజీ భవనంపై సూసైడ్ చేసుకొని చనిపోయింది, అనంతరం తన తండ్రి కూడా మానసికంగా చనిపోవడంతో.కాలేజీ డైరెక్టర్ పై కక్ష పెంచుకొని చనిపోయిన పాప సోదరుడు వెంకటేష్ నేడు ఈ ఘటనకి పాల్పడ్డాడు...

## 2026 జనవరి నెల యన్ టి ఆర్ సామజిక పెన్షన్లు డిసెంబర్, 31న పంపిణీ-జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా

గాయత్రి వార్తలు



రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న యన్ టి ఆర్ భరోసా ఫించన్లు డిశంబర్ 31 న పంపిణీ చేయడం జరుగుతున్నదని జిల్లా కలెక్టర్ క ృతిక శుక్లా ఒక ప్రకటనలో తెలిపారు.ప్రభుత్వ ఆదేశాల మేరకు 2026 జనవరి 1 వ తేదీ (నూతన సంవత్సరం కారణంగా) 2026 జనవరి 1 న పంపిణి చేయవలసిన పెన్షన్లు ను ఈ నెల 31 న బుధవారం ఉదయం 6 గంటల నుండి పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ నెల 30 న సచివాలయ సిబ్బంది బ్యాంకు ల నుండి నగదు డ్రా చేసుకోవాలని ఆదేశాలు జారీ చేయడం జరిగిందని, ఈ నెల 31 నే వంద శాతం పెంచన్లు పంపిణీ చేయుటకు అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని అనివార్య కారణం ల చేత 31న తీసుకోని వారికి 2 వ తేదీ న పంపిణీ చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇవ్వడం జరిగిందని కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

## రెవెన్యూ క్లినిక్ ను ప్రారంభించిన కలెక్టర్.

గాయత్రి వార్తలు



రెవెన్యూ క్లినిక్స్ ద్వారా ప్రజా సమస్యలకు తక్షణ పరిష్కారం చేయడం జరుగుతుందని పలనాడు జిల్లా కలెక్టర్ క ృతిక శుక్లా అన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు సోమవారం కలెక్టరేట్ లో రెవిన్యూ క్లినిక్స్ జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఈ సేవలు ప్రతి ఒక్క రైతు వినియోగించుకోవాలని ఆమె కోరారు.

## బాపట్ల జిల్లా పోలీస్ వారి ఆధ్వర్యంలో మొబైల్స్ రికవరీ మరియు పంపిణి కార్యక్రమం

గాయత్రి వార్తలు

సోమవారం మధ్యాహ్నం జరిగిన విలేకరుల సమావేశంలో జిల్లా ఎస్పీ ఉమామహేశ్వర్ మాట్లాడుతూ.సుమారుగా 75,00,000 లా విలువ చేసే మొత్తం 350 మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకోవటం జరిగిందని తెల్పుతూ, మైబైల్స్ ను ఫోన్ యజమానులకు అందించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీతో పాటు రేపల్లె, చీరాల డి ఎస్పీ లతో పాటు ఉన్నత అధికారులు పాల్గొనటం జరిగింది.



## రెవిన్యూ సమస్యల వేగవంత పరిష్కారం కోసం రెవెన్యూ క్లినిక్ ల నిర్వహణ



గుంటూరు, డిసెంబర్ 29 ::- జిల్లాలో రెవిన్యూ సమస్యలు వేగవంతంగా పరిష్కారం కోసం రెవెన్యూ క్లినిక్ లను నిర్వహిస్తున్నామని జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా తెలిపారు. సోమవారం ఎస్ ఆర్ శంకరన్ సమావేశ మందిరంలో పీజిఆర్ఎస్ లో నిర్వహించిన రెవెన్యూ క్లినిక్ లో జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా పాల్గొని అర్జీలను స్వీకరించారు. తెనాలి, గుంటూరు రెవిన్యూ డివిజన్ సంబంధించి తెనాలి సబ్ కలెక్టర్ సంజనా సింహా, ఆర్డీవో శ్రీనివాసులు 18 మంది మండలాల తహసిల్దార్లు , రెవెన్యూ ఉద్యోగులు మండలానికి సంబంధించి పూర్తి రెవిన్యూ రికార్డులతో రెవిన్యూ క్లినిక్ లకు హాజరయ్యారు. రెవిన్యూ అంశాలకు సంబంధించి అడంగల్ లో విస్తీరా?ల సవరణలు, మార్పులు, చేర్పులు, భూ స్వభావ మార్పులు, 22ఎ నుంచి తొలగింపులు, హద్దురాళ్ల ఏర్పాటు, మ్యూటేషన్లకు సంబంధించి మొత్తం 40 అర్జీలను ప్రజలు అందించారు. రెవెన్యూ సేవలకు సంబంధించిన అన్ని అర్జీలను దరఖాస్తుదారులతో రెవిన్యూ. ఇబ్బంది ఆన్లైన్లో వెంటనే నమోదు చేయించారు. సుమోటో కలెక్షన్స్ , అడంగల్ విస్తీరా?ల మార్పులు, చేర్పులకు సంబంధించి మండల స్థాయిలో ఫారం 8 నోటీసులు సిద్ధం చేసి అందించారు. సర్వే కి సంబంధించిన వాటికి నోటీసులు సిద్ధం చేసి సర్వే చేసే తేదీని దరఖాస్తుదారులకు అందించారు. 22 ఏ లిస్టులో తొలగింపు, భూ స్వభావం మార్పుకు సంబంధించిన అర్జీలను మండల స్థాయిలో పూర్తిగా వెరిఫికేషన్ చేసి రెవెన్యూ డివిజన్ స్థాయిలో వెరిఫికేషన్ చేసి జిల్లా కలెక్టర్ కార్యాలయంకు ప్రతిపాదనలు అందించేందుకు నిర్దేశిత కాల పరిమితిని దరఖాస్తుదారులకు తెలియజేశారు. గౌరవ కోర్టు పరిధిలో ఉన్నవి, సివిల్ వివాదాలకు సంబంధించినవి, పాలసీ నిర?యాలకు సంబంధించినవి వాస్తవ పరిస్థితులను అర్జీదారులకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించి ఎండార్స్మెంట్లను అందించారు. ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా మాట్లాడుతూ రెవిన్యూ క్లినిక్ లో అందించిన అర్జీలకు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చి సక్రమంగా పరిష్కరించాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. అర్జీల పరిష్కార ప్రక్రియను రెవిన్యూ డివిజన్ అధికారులు తెనాలి సబ్ కలెక్టర్, గుంటూరు ఆర్డీవో నిరంతరం పర్యవేక్షిస్తూ తహసిల్దారులకు అవసరమైన సూచనలు అందించాలన్నారు.

పి జి ఆర్ ఎస్ కు 348 అర్జీలు

సోమవారం ఎస్.ఆర్.శంకరన్ సమావేశ మందిరంలో జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజి..ఆర్.ఎస్) లో ప్రజలు వ్యక్తిగత, సామాజిక అంశాలపై 348 అర్జీలు అందించారు. జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా, జిల్లా రెవెన్యూ అధికారి ఎన్ ఎస్ కే ఖాజావలి, డిప్యూటీ కలెక్టర్ గంగరాజు ప్రజల నుంచి అర్జీల స్వీకరించారు. దరఖాస్తుదారులు సంత ృప్తి పెంచేలా అర్జీలను నిర్దేశిత కాల పరిమితిలో సక్రమంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఈ సందరరేగా అధికారులను ఆదేశించారు.

కార్యక్రమంలో సిపిఓ శేషశ్రీ, జిల్లా పరిషత్ సీఈవో వి జ్యోతి బసు, పశు సంవర్ధక శాఖ సంయుక్త సంచాలకులు కె.వి.వి సత్యనారాయణ, ఉద్యాన శాఖ అధికారి రవీంద్ర బాబు, వ్యవసాయ శాఖ జెడిఎ పద్మావతి, జిల్లా పంచాయతీ అధికారి సాయికుమార్, డ్వామా పిడి శంకర్, ఆర్టీఓ శ్రీహరి, వ్యవసాయ మార్కెటింగ్ శాఖ సహాయ సంచాలకులు సత్యనారాయణ చౌదరి, ఆర్ డబ్ల్యు ఎస్ ఎస్ఈ కళ్యాణ చక్రవర్తి, విభిన్న ప్రతిభావంతుల ఏడి దుర్గాబాయి జిల్లా నైపుణ్యాభివ ృద్ధి అధికారి కొండా సంజీవరావు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకాళహస్తీశ్వర స్వామి సన్నిధిలో నందమూరి వసుంధర కుటుంబం

శ్రీకాళహస్తి, డిసెంబర్ 29,గాయత్రి వార్తలు



శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఆదేశాల మేరకు, ప్రముఖ సినీ నటులు, హిందూపురం శాసనసభ్యులు నందమూరి బాలక ృష? సతీమణి శ్రీమతి నందమూరి వసుంధర కుటుంబ సభ్యులతో కలిసి సోమవారం దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందిన శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి ఆలయాన్ని దర్శించుకున్నారు.ఈ సందరరేగా ఆలయ ధర్మకర్త మండలి సభ్యులు గుర్రప్ప శెట్టి , గాదిపాకుల గోపీనాథ్ స్వామి అమ్మవార్ల దర్శనానికి ప్రత్యేక ఏర్పాట్లు చేసి, వేద పండితుల చేత ఆశీర్వచనాలు అందజేశారు. అనంతరం వారికి తీర్థ ప్రసాదాలు అందజేశారు.ఈ కార్యక్రమం ప్రశాంతంగా, భక్తిశ్రద్ధలతో కొనసాగింది.

## విద్యుత్తు లోడు క్రమబద్ధీకరణను సద్వినియోగం చేసుకోండి

– పెదకూరపాడు మండల విద్యుత్ శాఖ అధికారి రామక ృష

పెదకూరపాడు :గాయత్రి వార్తలు



గ ృహ విద్యుత్తు వినియోగదారులు వాడుకుంటున్న అదనపు లోడు క్రమబద్ధీకరణకు ఏపీ విద్యుత్తు నియంత్రణ మండలి ఇస్తున్న 50 శాతం రాయితీ గడువు డిసెంబర్ 31 లోగా రుసుము చెల్లించి ప్రభుత్వం ఇస్తున్న సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలనిమండల విద్యుత్ శాఖ అధికారి రామక ృష? అన్నారు.. కొత్తగా కనెక్షన్ తీసుకునేటప్పుడు ఇంట్లోని ఉపకరణాల లోడ్ లెక్కించి సెక్యూరిటీ డిపాజిట్ కింద 1 కిలోవాట్ లోడ్ కనెక్షన్ తీసుకుంటే సెక్యూరిటీ డిపాజిట్ రూ.200, డెవలప్మెంట్ ఛార్జీ రూ.2 వేలు, దరఖాస్తుకు రూ.200, మొత్తం రూ.2,400 చెల్లించాల్సి ఉంటుందని అదే 2 కిలోవాట్ల లోడ్కు రూ.4,600 కట్టాలి. చాలా మంది కనెక్షన్ తీసుకున్నాక ఏసీలు, హీటర్లు బిగించుకోవటంవల్ల ఫలితంగా లోడ్ రెట్టింపు అవుతుందన్నారు.. ఆ ప్రభావం ట్రాన్స్ఫార్మర్లపై పడి ఫ్యూజులు పోతుంటాయి కాబట్టి అక్కడ మరో ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేయాల్సి ఉంటుంది కాబట్టి అందుకు అదనపు లోడ్ రుసుం వసూలు చేస్తారు. విద్యుత్తు అధికారులు తనిఖీ చేసినప్పుడు ఎక్కువ లోడ్ వాడుతున్నట్టు గుర్తిస్తే.. జరిమానాతో పాటు అదనంగా వాడుకునే ప్రతి కిలోవాటు రూ.2,400 చొప్పున చెల్లించమంటారు. ఇప్పుడు 50 శాతం రాయితీ ఇస్తున్నారు. డెవలప్మెంట్ ఛార్జీ కిలోవాట్కు రూ.1000 కడితే సరిపోతుందని ఈ సౌకర్యాన్ని వినియోగించుకోవాలని ఆయన సోమవారం ఒక ప్రకటనలో కోరారు...

## ఇక ఏపీ రేషన్‌లో 5 సరుకులు.. కానీ 2 మెలికలు..!!




గాయత్రి వార్తలు

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జనవరి నుంచి రేషన్‌లో బియ్యంతోపాట.. పంచదార, గోధుమపిండి, జొన్నలు, రాగులు ఇవ్వనుంది. వీటిలో జొన్నలను డిసెంబర్ నుంచి ఇవ్వడం ప్రారంభించింది.కొత్త అప్‌డేట్ ప్రకారం ప్రజలు జనవరి నుంచి ఈ 5 సరుకులూ పొందవచ్చు. ఐతే.. ఒక కండీషన్ ఉంది. పాత విధానం ప్రకారం ఒక్కో వ్యక్తికీ 5 కేజీల బియ్యం ఇచ్చేవారు. అలా కుటంబంలో నలుగురు సభ్యులు ఉంటే.. వారికి 20 కేజీల బియ్యం ఇచ్చేవారు. ఇప్పుడు జొన్నలు, రాగులు కావాలంటే.. ఆ కుటుంబం.. బియ్యాన్ని తగ్గించుకొని వాటిని తీసుకోవచ్చు. జొన్నలు 3 కేజీలు, రాగులు 3 కేజీలు ఇవ్వనుంది ప్రభుత్వం. వాటిని తీసుకుంటే.. అవి 6 కేజీలు కాబట్టి.. మిగతా 14 కేజీల బియ్యం ఇస్తుంది ప్రభుత్వం. ఇక పంచదార అరకేజీ, గోధుమపిండి 1 కేజీ ఇస్తుంది. గోధమపిండిని కేజీ రూ.20కి ఇస్తుంది. మరి 2 మెలికలేంటో చూద్దాం.మెలిక 1: ప్రభుత్వం గోధుమ పిండిని ఇంకా కొన్ని జిల్లాలకు చేర్చలేదు. సరిపడా గోధుమ పిండి లేకపోవడం ఒక సమస్య అయితే.. రవాణా ఆలస్యాలు మరో సమస్య. అందువల్ల కొన్ని జిల్లాల్లో మాత్రం గోధుమపిండిని జనవరి 1 నుంచి ఇవ్వరు. సంక్రాంతి నుంచి ఇస్తారు. అంటే జనవరి 14 నుంచి అనుకోవచ్చు. ఐతే.. ఆ రోజు పండుగ కాబట్టి.. రేషన్ షాపులు ఓపెన్ ఉండకపోవచ్చు. కాబట్టి.. జనవరి 16 తర్వాత గోధుమపిండిని తీసుకోవాల్సి రావచ్చు. అన్ని జిల్లాల్లో జనవరి 1న ఇచ్చేలా ప్రభుత్వం ప్రయత్నిస్తోంది కానీ.. అది కుదరకపోవచ్చని అధికారులు చెబుతున్నారు. అందువల్ల జనవరి 1న గోధుమపిండి రాని వారు.. జనవరి 16 తర్వాత దాన్ని పొందేలా ప్లాన్ చేసుకోవాలి.మెలిక 2: రాగులు విషయంలో డౌట్ ఉంది. అవి ఇవ్వొచ్చు, ఇవ్వకపోవచ్చు. ఎందుకంటే సేమ్ సమస్య. సరిపడా రాగులు అందుబాటులో లేవని తెలుస్తోంది. కాబట్టి.. కొన్ని జిల్లాలకు రాగులు రాకపోవచ్చు. ఆ జిల్లాల్లో వారికి బియ్యమే ఇస్తారు. రాయలసీమ జిల్లాల వరకూ రాగులు పంపిణీ అయ్యేలా అధికారులు ప్లాన్ చేస్తున్నారు. ఎందుకంటే ఆ జిల్లాల్లో ప్రజలు రాగులను ఎక్కువగా ఉపయోగిస్తారు. కోస్తా, ఉత్తరాంధ్రలో రాగులు వాడకం చాలా తక్కువ. అందవల్ల సరిపడా రాగులు లేకపోతే, ఆ జిల్లాల్లో బియ్యమే ఇస్తారు. కానీ బియ్యం కంటే రాగులే మంచివి. రాగులు వాడేవారికి టైప్ 2 డయాబెటిస్ వచ్చే ప్రమాదం తక్కువ. బియ్యం వాడేవారికి అది వచ్చే ప్రమాదం ఎక్కువ.

### ప్రచారమేనా? ఇవ్వట్లేదా?

మొత్తంగా చూస్తే.. ఏపీలో రేషన్‌లో 5 సరుకులు ఇచ్చేలా కనిపిస్తున్నా.. వాస్తవంగా ప్రజలకు అన్ని సరుకులూ రావట్లేదు. ఈ నిజాన్ని అధికారులు దాచి పెడుతున్నారు. పల్లెలకూ, గ్రామాలకూ వెళ్లి.. మీకు అన్ని రేషన్ సరుకులూ వస్తున్నాయా అని అడిగితే.. చాలా మంది రావట్లేదనే చెబుతున్నారు. కొన్నిచోట్ల బియ్యం తప్ప ఇంకేమీ ఇవ్వట్లేదు అని కూడా అంటున్నారు. బియ్యం మాత్రమే ఉన్నాయని రేషన్ డీలర్లు చెబుతున్నారు. పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్.. అన్ని సరుకులూ ప్రజలకు చేరాలి అని ఆదేశిస్తున్నారు. కానీ అధికారులు ఈ పని చెయ్యడంలో నిర్లక్ష్యం వహిస్తున్నట్లు కనిపిస్తోంది. రేషన్ సరుకుల పంపిణీ వ్యవస్థలో ఈ నిర్లక్ష్యానికి బ్రేక్ వెయ్యాలి. ప్రజలకు అన్ని సరుకులూ చేరినప్పుడే.. నిజంగా రేషన్ ఇస్తున్నట్లు లెక్క. ఓన్లీ బియ్యమే ఇస్తే.. ఈ 5 సరుకుల ప్రచారం వల్ల నెగెటివ్ మార్క్స్ పడతాయి. ప్రజల్లో ఉండే ఆగ్రహం.. అసెంబ్లీ ఎన్నికల సమయంలో బయటపడగలదు. ఇదివరకు వైసీపీ ఇలాగే రకరకాల అతి ప్రచారాలు చేయించుకుంది. తీరా ఎన్నికల్లో అట్టర్ ఫ్లాప్ అయ్యింది. ఇప్పుడు కూటమి ప్రభుత్వం తాము అలా కాదు, అన్నీ ఇస్తున్నాం అంటోంది. మరి వాస్తవాలేంటో పాలకులు గుర్తించాలి. క్షేత్రస్థాయిలో ఏం జరుగుతోందో తెలుసుకోకుండా.. అంతా బాగుంది అనుకుంటే.. అది ప్రభుత్వానికే నష్టం అని రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.

### సర్వే చేయించడం మేలు:

మంత్రులు, ఎమ్మెల్యేల పనితీరుపై సీఎం చంద్రబాబు తరచూ ఇంటరాక్టివ్ వాయిస్ రెస్పాన్స్ సిస్టం (%×ఎ=ూ%) సర్వే చేయిస్తున్నారు. మరి రేషన్ విషయంలో ఈ సర్వే చేయిస్తే బాగుంటుంది. ఎందుకంటే.. నిజాలను ప్రభుత్వం తెలుసుకోవాలి. ప్రజలకు న్యాయం జరగాలి. అధికారులు అంతా బాగుందనే చెబుతారు. అదే నిజం అని సీఎం నమ్మితే ప్రమాదమే. సర్వే చేయిస్తే, డైరెక్టుగా ప్రజలే నిజమేంటో చెబుతారు. దాంతో అసలు విషయం బయటపడుతుంది. సర్వేలో తమకు అన్ని సరుకులూ అందుతున్నాయని ప్రజలు చెబితే, సంతోషమే. అందట్లేదు అని చెబితే.. చర్యలు తీసుకొని.. రేషన్ వ్యవస్థను సరిచేయవచ్చు. అల్టిమేట్‌గా పేదలకు 5 సరుకులూ అందడమే ప్రభుత్వ అంతిమ లక్ష్యం కదా.

